ChimataMusic.com

# గాలి వానలో..వాన నీటిలో.. పడవప్రయాణం

**చిత్రం : స్వయంవరం (1982)**

**పాడినవారు: S P బాలు**

**గీతరచయిత: దాసరి**

**సంగీతం: సత్యం**

---

**పల్లవి:**

గాలివానలో.. వాననీటిలో..

గాలివానలో.. వాననీటిలో.. పడవప్రయాణం..

తీరమెక్కడో గమ్యమేమిటో తెలియదు పాపం!!

గాలివానలో.. వాననీటిలో.. పడవప్రయాణం..

తీరమెక్కడో గమ్యమేమిటో తెలియదు పాపం!!

ఓ ఓ ఓ.. ఓ ఒ ఓ.. ఓ ఓ ఓ.. ఓ ఒ ఓ..

ఓ ఓ ఓ.. ఓ ఓ ఓ..

**చరణం 1:**

ఇది హోరుగాలి అని తెలుసూ..

అటు వరదపొంగు అని తెలుసూ..

ఇటు హోరుగాలి అని తెలుసు.. అటు వరదపొంగు అని తెలుసు..

హోరుగాలిలో.. వరదపొంగులో.. సాగలేనని తెలుసు!!

అది జోరువాన అని తెలుసూ..
ఇది నీటిసుడులని తెలుసూ..
అది జోరువాన అని తెలుసు.. ఇది నీటిసుడులని తెలుసు..
జోరువానలో.. నీటిసుడులలో.. మునక తప్పదని తెలుసు!!

ఐనా పడవప్రయాణం..

తీరమెక్కడో గమ్యమేమిటో తెలియదు పాపం..తెలియదు పాపం

ఓ ఓ ఓ.. ఓ ఒ ఓ.. ఓ ఓ ఓ.. ఓ ఒ ఓ..
ఓ ఓ ఓ.. ఓ ఓ ఓ..

**చరణం 2:**

ఇది ఆశనిరాశల ఆరాటం..
అది చీకటివెలుగుల చెలగాటం..
ఇది ఆశనిరాశల ఆరాటం.. అది చీకటి వెలుగుల చెలగాటం..
ఆశ జారినా.. వెలుగు తొలగినా.. ఆగదు జీవిత పోరాటం!!

ఇది మనిషి మనసుల పోరాటం..
అది ప్రేమ పెళ్ళి చెలగాటం..
ఇది మనిషి మనసుల పోరాటం.. అది ప్రేమ పెళ్ళి చెలగాటం..
ప్రేమ శకలమై.. మనసు వికలమై.. బ్రతుకున్నదొక శవం!!

ఐనా పడవప్రయాణం..

తీరమెక్కడో.. గమ్యమేమిటో.. తెలియదు పాపం..తెలియదు పాపం

గాలివానలో వాననీటిలో పడవప్రయాణం..
తీరమెక్కడో గమ్యమేమిటో తెలియదు పాపం.. తెలియదు పాపం..

ఓ ఓ ఓ.. ఓ ఒ ఓ.. ఓ ఓ ఓ.. ఓ ఒ ఓ..

**ఓ ఓ ఓ.. ఓ ఓ ఓ..**